రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

● రాఘవాపురంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

రాఘవాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, మే 19 : నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పరిధిలోని రాఘవాపురంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ విద్యారంగానికి పెద్దపీట వేశారని, గ్రామీణ పేద విద్యార్థులకు గురుకులాలు ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పట్టభద్రులు విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపించి చట్టసభల్లో మన గొంతును వినిపిద్దామన్నారు. బ్యాలెట్ పేపర్‌లోని 3వ నంబర్‌పై ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిశోర్‌గౌడ్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జక్కి నర్సింహ, దొంతిరెడ్డి జంగారెడ్డి, అంబటి రాము, బండారి కుమార్‌గౌడ్, దొంతిరెడ్డి పెంటారెడ్డి, జక్కి సాంబయ్య, గంగులు, భిక్షపతి, రాజు, ఎర్రోళ్ల రాజు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), మే 19 : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రజల గొంతుక వినిపించడంతోపాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులంతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకుడు కోరె భిక్షపతి, యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాస మహేందర్‌రెడ్డి, గరిదాస్ లింగయ్య, వెంకన్న, నాగరాజు, మహేశ్, సతీశ్, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు దయాకర్

గుండాల, మే 19 : ఉమ్మడి వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు కొమ్మగళ్ల దయాకర్ కోరారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఏనుగుల రాకేశ్‌రెడ్డి విద్యావంతుడని, సేవా గుణం ఉన్నవాడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని మండలికి పంపిస్తే ప్రజల సమస్యలపై గళం ఎత్తుతారని అన్నారు. పట్టభద్రులంతా ఆలోచించి రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు.

సేంద్రియ సాగుతో భూసారాన్ని కాపాడుకోవచ్చు

● బీఎస్ఎస్ఎఫ్ వ్యవసాయ నిపుణుడు డాక్టర్ పురుషోత్తంశర్మ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ పురుషోత్తం శర్మ

చౌటుప్పల్, మే 19 : సేంద్రియ సాగుతో భూసారాన్ని కాపాడుకోవచ్చని భారత్ సేవా సహకార ఫోరం(బీఎస్ఎస్ఎఫ్) వ్యవసాయ నిపుణులు డాక్టర్ పురుషోత్తంశర్మ అన్నారు. ఆదివారం ఆ సంస్థ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల వాడకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి కూడా తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బీఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవ రాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మురళి పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

● సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి అశోక్

భువనగిరి కలెక్టరేట్, మే 19 : మండలంలోని హన్మాపురంలో సర్వే నంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ పాల్గొని మాట్లాడారు. 150 గజాల చొప్పున స్వాధీనపర్చుకొని గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. గ్రామంలో ఎంతోమందికి ఇండ్లు లేవని, ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు కలిసి ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి కొత్త ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాగపురి యాదగిరి, రామగోని ప్రవీణ్‌కుమార్, కోట శంకర్, మల్లమ్మ, సుష్మిత, పైళ్ల రవీందర్‌రెడ్డి, కందుల లక్ష్మి, మిర్యాల నాగమణి, ఎరబోయిన కవిత, ముడుగుల ఉప్పలయ్య, అబ్బయ్య, బాల రాజు పాల్గొన్నారు.

లారీలో మంటలు.. తృటిలో తప్పిన ప్రమాదం

భువనగిరి కలెక్టరేట్, మే 19 : పెట్రోల్ పంపులో డీజిల్ కోసం వెళ్లిన లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగిన సంఘటన పట్టణంలోని నయారా పెట్రోల్ పంపులో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోల్ పంపులోకి డీజిల్ కోసం వచ్చిన టీఎస్04 యూఏ 6489 నంబరు గల లారీ డీజిల్ ట్యాంకర్ ఒక్కసారిగా పగిలిపోవడంతో మంటలు చెలరేగాయి. తేరుకున్న పెట్రోల్ పంపు సిబ్బంది ఫైర్ సిలిండర్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. దాంతో పెను ప్రమాదం తప్పింది.

పెట్రోల్ బంక్‌లో లారీలో చెలరేగిన మంటలను ఆర్పివేసిన పెట్రోల్‌పంపు సిబ్బంది

నేటి నుంచి లక్ష్మీనరసింహుడి జయంత్యుత్సవాలు

● మూడు రోజులపాటు వేడుకలు.. ఏర్పాట్లు పూర్తి

విద్యుద్దీపాల వెలుగులో కాంతులీనుతున్న ప్రధానాలయ ముఖ మండపం

యాదగిరిగుట్ట, మే19 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయం, అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ ద్వాదశి రోజైన సోమవారం నుంచి వైశాఖ శుద్ధ చతుర్దశి బుధవారం వరకు మూడు రోజులపాటు స్వామివారి జయంత్యుత్సవాలను నిర్వహించనున్నారు. నేడు ఉదయం 8:30 గంటలకు స్వస్తివాచనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. స్వామివారికి తిరు వెంకటపతి అలంకార సేవ నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, రుత్విగరణం, హవనం నిర్వహించి గరుడ వాహనంపై పరవాసు దేవ అలంకార సేవ నిర్వహించనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తి చేశారు. 20 నుంచి 22వ తేదీ వరకు సుదర్శన నారసింహ హోమం, నిత్య, శాశ్వత తిరుకల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నారు. స్వామివారి జయంత్యుత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. స్వామివారి ముఖ మండపంలోని మొదటి ప్రాకార మండపాలు, స్వామివారి ఉపాలయాలకు విద్యుద్దీపాలను అలంకరించారు. ప్రధానాలయం వెలుపలి అద్దాల మండపం వద్ద యాగశాల మండపాన్ని నిర్మించారు. అలంకార సేవలో భాగంగా స్వామివారిని కల్యాణ మండపంలో ముస్తాబు చేయనున్నారు. స్వామివారి సేవలను పశ్చిమ రాజగోపురం గుండా తిరుమాడవీధుల్లో ఊరేగించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు.

యాదగిరిగుట్టలో భక్తజన సంద్రం

యాదగిరిగుట్ట : పంచనారసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. ఎటు చూసినా భక్తులే కనిపించారు. ఆదివారం సెలవుదినంతోపాటు వేసవి సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో నారసింహుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో దివ్య మనోహరంగా అలంకరించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన నిర్వహించి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. అనంతరం మొదటి ప్రాకా ర మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు కొనసాగాయి. స్వామివారిని సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ధర్మదర్శనానికి 4 గంటలు, ప్రత్యేక దర్శనానికి 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.85,33,262 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

యాదగిరిగుట్ట కొండపైన భక్తుల సందడి

కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ

బీబీనగర్, మే 19 : మండలంలోని జగినపల్లిలో గల హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చంద్రశేఖర్‌గుప్తా, ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి భూపాల్‌రెడ్డి, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంతరపల్లి అంజయ్యగౌడ్, నాయకులు కోమటిరెడ్డి మహిపాల్‌రెడ్డి, మొరిగాడి చంద్రమౌళిగౌడ్, నక్కిర్తి రాంచందర్, సోమ్ శ్రీనివాస్, దూడల మధుగౌడ్, నక్కిర్తి రమేశ్, బెజ్జంకి అమరేందర్‌రెడ్డి, నక్కిర్తి హరీశ్, నర్సింహ పాల్గొన్నారు.

ఎంపీటీసీ భర్తపై దాడి

ధ్వంసమైన కారు అద్దం

రాజాపేట, మే 19 : కారు అద్దాలు పగులగొట్టి ఎంపీటీసీ భర్తపై దాడి చేసిన సంఘటన మండలంలోని పారుపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాపోలు కవితారెడ్డి భర్త రాపోలు తిరుపతిరెడ్డి కారులో వస్తున్న క్రమంలో గ్రామ బస్టాండ్ వద్ద అదే గ్రామానికి చెందిన గిరిరెడ్డి భాస్కర్‌రెడ్డి హైదరాబాద్ వస్తానన్నడంతో కారులో ఎక్కించుకొని తన ఊర్లోకి తీసుకొచ్చాడు. అక్కడ బూర్గుపల్లి మాజీ పట్వారీ మల్లారెడ్డి కన్పించగానే భాస్కర్‌రెడ్డి కోపంతో అతనిపై దుర్భాషలాడడంతో అడ్డుకునేందుకు వెళ్లిన ఎంపీటీసీ భర్త తిరుపతిరెడ్డిపై దాడి చేయడమే కాకుండా కారు అద్దాలు సైతం పగులగొట్టాడు. దాంతో తిరుపతిరెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తిరుపతిరెడ్డిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయాలి

● భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రత్నాకర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్‌రావు

భూదాన్‌పోచంపల్లి, మే 19 : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో తాపీ సంఘం భవనాన్ని వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన థంబ్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, నాయకుడు దాసరి లక్ష్మయ్య, పోచంపల్లి మండలాధ్యక్షుడు చేరాల లింగయ్య, ఉపాధ్యక్షుడు దేవిగారి బాలయ్య, ప్రధాన కార్యదర్శి కొత్త నరేశ్, సహాయ కార్యదర్శి రామచర్ల సందయ్య, కోశాధికారి పోతగళ్ల బాలరాజు, కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్ కోర్సులపై అవగాహన

విద్యార్థులకు అవగహన కల్పిస్తున్న రమేశ్

రామన్నపేట, మే 19 : మండలంలోని మునిపంపులలో భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్ కోర్సులపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా కవి, ఉపాధ్యాయుడు కుక్కడపు రమేశ్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమని సూచించారు. బాగా చదివి కన్నవారితోపాటు ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలన్నారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో తొలుపునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం, నర్సింహ, జితేందర్, స్వామి, యాదగిరి, శివ, దినేశ్, సందీప్ పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

బీబీనగర్, మే 19 : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కొండమడుగులో పార్టీ జెండా ఆవిష్కరించగా, బీబీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో, మగ్ధంపల్లిలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని పేర్కొన్నారు. వందల ఎకరాల భూమిని పేదల కోసం పంచడమే కాకుండా ఆయన జీవితాన్ని వారి కోసం త్యాగం చేసిన మహోన్నత నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు కందాడి దేవేందర్‌రెడ్డి, వెంకటేశ్, బండారి శ్రీరాములు, శ్రవణ్, పొట్ట యాదమ్మ, మంద కిరణ్‌కుమార్, ఎల్లంల సత్యనారాయణ, ఉమర్, భిక్షపతి, పాండు, నగేశ్, కాశీం, బస్వారెడ్డి, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండలంలోని కూర్మెళ్లలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గ్రామశాఖ కార్యదర్శి యాదయ్య, మల్లయ్య, ఐలయ్య, సోమయ్య, మహాంకాళి, ఆండాలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ పాషా, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్, గోశిక కరుణాకర్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కోదండరాంరెడ్డి పెద్దన్న భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నాయకులు కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, జగన్, యాదగిరి, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట/మోత్కూర్ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని రామన్నపేట, మోత్కూర్‌లో నిర్వహించారు. కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్, పట్టణ కార్యదర్శి రాములు, నాయకులు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లిలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

● అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

గుండాల, మే 19 : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) బెన్‌షాలోమ్ ఆదేశించారు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి, సుద్దాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకగా సాగుతున్నాయని, రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని పలువురు రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, తరుగు పేరిట కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

పచ్చని చెట్లు.. చల్లని నీడ

హరితహారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మకూర్(ఎం)మండలంలోని సిద్దాపురం-పల్లెర్ల ప్రధాన దారికి ఇరువైపులా మొక్కలు నాటించింది. అవి నేడు ఏపుగా పెరిగి రహదారిపై వెళ్లే వారికి ఆహ్లాదాన్ని పంచడంతోపాటు నీడను ఇస్తున్నాయి.

-ఆత్మకూరు(ఎం), మే19

భక్తిశ్రద్ధలతో మల్లన్న కల్యాణం

మల్లన్న కల్యాణం నిర్వహిస్తున్న యాదవ సంఘం సభ్యులు

బొమ్మలరామారం, మే 19 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జున-గొల్ల కేతమ్మ, భ్రమరాంబలతోపాటు జమదగ్ని-రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు. స్వామి వారికి బోనాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లెబోయిన శ్రీనివాస్, పులపల్లి రామకృష్ణ, ఏశబోయిన ఐలయ్య, ముఖ్యర్ల గణేశ్, మధు, బైరబోయిన మల్లేశ్, రాజుయాదవ్ పాల్గొన్నారు.

అలాగే మండలంలోని మర్యాలలో గల వీరబ్రహేంద్ర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ పాములపర్తి రాంబ్రహ్మచారి ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పులిమామిడి శ్రీనివాస్‌చారి, విఠల్‌చారి, పాములపర్తి లక్ష్మీపతి, నరేశ్‌చారి, భిక్షపతిచారి, బాలబ్రహ్మచారి, రామకృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

కరుణాకర్ కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు

రాజాపేపేట, మే 19 : మండల కేంద్రానికి చెందిన కాకల్ల కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసి చేయూతనందించాడు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, రేగు ఎల్లయ్య, శ్రీశైలం, ఐలయ్య, శ్రీను, మల్లేశం, కనకయ్య, ఉపేందర్, శ్రవణ్, భరత్, రవి, ఐలయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బట్టీల జంగయ్య తల్లి రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. నిరుపేద కుటుంబం కావడంతో జంగయ్యతోపాటు కలిసి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల మహేందర్, దేశం భాను ప్రకాశ్, ఎరుకల రవి, కొప్పుల మహిపాల్‌రెడ్డి, మొరిగాడి సురేశ్, బర్మ గణేశ్, లక్షణ్ పాల్గొన్నారు.

మహిళల ఆట విడుపు

సాధారణంగా ప్రజలు ఎండాకాలంలో కాలక్షేపంతోపాటు పగటిపూట చల్లదనం కోసం ఆరుబయట కూర్చొని పలు ఆటలు ఆడుతుంటారు. ఆదివారం ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో పలువురు మహిళలు పచ్చీస్ ఆడుతూ ఆనందంగా గడుపుతున్న దృశ్యమిది.

-ఆత్మకూరు(ఎం), మే19

పచ్చీస్ ఆడుతున్న మహిళలు